క్లుప్తంగా

విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి

అల్లాదుర్గం(మెదక్): మండలంలో ఉన్న విద్యుత్ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని విద్యుత్ ఏఈ మహ్మద్ యాసిన్ చెప్పారు. అల్లాదుర్గంకు బదిలీపై వచ్చిన ఏఈ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా, మెరుగైన విద్యుత్ వినియోగదారులకు అందించేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. విద్యుత్ సమస్యలుంటే ప్రజలు, రైతులు తమ దృష్టికి తెస్తే వెంటనే పరిష్కరిస్తానన్నారు. ఇందులో అసిస్టెంట్ ఇంజనీర్ నవాజ్, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యావ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం చర్యలు


మధ్యాహ్న భోజనం పరిశీలిస్తున్న ఎంపీపీ స్వరూప

వెల్దుర్తి(తూప్రాన్): తెలంగాణలో విద్యావ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీపీ స్వరూప అన్నారు. మాసాయిపేట మండలం నాగ్సాన్‌పల్లి ప్రాథమికోన్నత పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను మంగళవారం ఎంఈఓ యాదగిరితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని, ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ పెంటయ్య, ఎంపీటీసీ నవనీత పాల్గొన్నారు.

కురుమ సంఘం కార్యవర్గం ఎన్నిక

అల్లాదుర్గం(మెదక్): అందోల్ నియోజకవర్గ నూతన కురుమ సంఘం కార్యవర్గాన్ని మంగళవారం జోగిపేట పట్టణంలో ఏకగ్రీవంగా ఎనుకున్నారు. కురుమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడిగా అల్లాదుర్గం మండలం బహిరన్‌దిబ్బ గ్రామానికి చెందిన లేఖీ రమేశ్ ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షుడు రాజు(రాయికోడ్), ప్రధాన కార్యదర్శిగా శంకరయ్య (మునిపల్లి), ఉపాధ్యక్షులుగా మల్లయ్య (వట్‌పల్లి), మల్లేశం (జోగిపేట), నాగభూషణం(రాయికోడ్), కార్యదర్శి రాములు (జోగిపేట), సహాయ కార్యదర్శులుగా మోహన్, మల్లేశం, బీరప్ప, ప్రచార కార్యదర్శులుగా పాండు, రాజు, కోశాధికారి గోపాల్‌లను ఎన్నుకున్నారు.

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

పెద్దశంకరంపేట(మెదక్): బ్యాంకు లింకేజీ రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఏపీజీవీబీ మేనేజర్ రచన, ఐకేపీ ఏపీఎం గోపాల్ అన్నారు. మంగళవారం ఐకేపీ కార్యాలయంలో నిర్వహించిన మండల సమాఖ్య సమావేశంలో వారు మాట్లాడుతూ.. స్త్రీనిధి రుణాలను పొంది వ్యాపారంలో రాణించాలన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు రుణాలను అందిస్తున్నామని, క్రమం తప్పకుండా రుణాలను చెల్లిస్తూ సంఘం అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య సభ్యులు ఫౌజీ బేగం, స్వప్న, సాయమ్మ, సీసీలు యోహాన్, లక్ష్మణ్, నిరంజన్, సునీత, సిబ్బంది సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని ధరిపల్లి గ్రామంలో ఈజీఎస్ ద్వారా మంజూరైన రూ.55 లక్షల నిధుల ద్వారా చేపట్టిన సీసీ రోడ్డు పనులను సర్పంచ్ సిద్ధిరామ్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజు ప్రారంభించారు. మంగళవారం అనంతరం వారు మాట్లాడుతూ.. మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి సహకారంతో నిధులు మంజూరైనట్లు తెలిపారు. రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సత్యనారాయణ, మాజీ సర్పంచ్ మహిపాల్‌రెడ్డి, లింగారెడ్డి, ఉపసర్పంచ్ మహేశ్ పాల్గొన్నారు.

అక్రమ రిజిస్ట్రేషన్ రద్దుచేయాలి

వెల్దుర్తి(తూప్రాన్): మాసాయిపేట గ్రామానికి చెందిన అంతిరెడ్డిగారి విఠల్‌రెడ్డి ఇటీవల విక్రయించిన మాసాయిపేట గ్రామ శివారులోని సర్వే నెంబరు 436,437లోని నాలుగు ఎకరాల పదిహేను గుంటల భూమిని తక్షణమే రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. గతంలో యూత్ క్లబ్ పేరిట కేటాయించిన భూమిని యూత్ క్లబ్ అధ్యక్షుడిగా ఉన్న విఠల్ రెడ్డి పేరుతో రికార్డులో ఉండగా, ఆ భూమిని గ్రామ పంచాయతీ, రెవెన్యూ అధికారులకు, గ్రామస్తులకు తెలియకుండా అక్రమంగా ఒక ప్రైవేట్ సంస్థకు విక్రయించారన్నారు. తక్షణమే కలెక్టర్ స్పందించి, ఆ రిజిస్ట్రేషన్ రద్దు చేసి, మాసాయిపేట అభివృద్ధి కార్యక్రమాలకు దాన్ని కేటాయించాలని మంగళవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాసాయిపేట సర్పంచ్ మధుసూదన్‌రెడ్డి, ఉప సర్పంచ్ నాగరాజు, నాగరాజు, అశోక్, సీఏసీఎస్ డైరెక్టర్ నర్సింలు, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పంట కాలువను కాపాడాలి


మున్సిపల్ మేనేజర్‌కు వినతిపత్రం అందిస్తున్న బీజేపీ నాయకులు, రైతులు

నర్సాపూర్: పట్టణానికి చెందిన రాయరావు చెరువు పంట కాల్వను కాపాడాలని పట్టణానికి చెందిన పలువురు రైతులు, బీజేపీ నాయకులు మంగళవారం మున్సిపల్ కార్యాలయ మేనేజర్ మధుసూదన్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గుండం శంకర్, బాది బాల్‌రాజ్, నీరుడి చంద్రయ్య తదితరులు మాట్లాడుతూ.. పంట కాల్వలోకి మురికి కాల్వలను కలుపడంతో మురికి నీరు కలుస్తుందని వాపోయారు. మురుగు నీరు కలువడంతో పంటకు పెట్టే నీరు కలుషితమై దుర్గంధం వస్తుందని, పొలంలో పనులు చేయలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పొలంలో కలుపు తీసే మహిళలు సైతం అస్వస్థతకు గురవుతున్నారని వివరించారు. పంట కాలువలోకి మురికి నీరు కలువకుండా చర్యలు తీసుకుని, రైతుల ఇబ్బందులను తొలగించాలని వారు కోరారు.

దేవాలయ భూములు కాపాలని వినతి

నర్సాపూర్‌లోని శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయ భూములను కాపాడాలని కౌన్సిలర్లు రాజేందర్, సురేష్ మున్సిపాలిటీ మేనేజర్ మధుసూదన్‌రావుకు ఇచ్చిన వినతిపత్రంలో కోరారు. కౌన్సిలర్లు మాట్లాడుతూ.. నర్సాపూర్ మెదక్ జాతీయ రహదారిని ఆనుకొని దేవాలయ భూములు ఉన్నాయని చెప్పారు. దేవాలయ భూములను కొందరు ఆక్రమిస్తున్నారని వాటిని కాపాడాలని డిమాండ్ చేశారు. కాగా దేవాలయ భూములలో పట్టణానికి చెందిన చెత్తను పారవేయడంతో ఎంతో విలువైన భూములు చెత్త చెదారంతో నిండుతున్నాయన్నారు. ఆక్రమణల నుంచి భూములను కాపాడి, చెత్తను అక్కడ వేయకుండా చెత్త డంప్‌యార్డులో వేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ముగిసిన మల్లన్న జాతర


టేక్మాల్(మెదక్): గోపూజ చేస్తున్న దృశ్యం


శివ్వంపేట(నర్సాపూర్): పూజల్లో ఎంపీపీ, ప్రజాప్రతినిధులు

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని గుండ్లపల్లి గ్రామంలో మల్లన్న జాతర మంగళవారం ముగిసింది. చివరి రోజు మల్లన్నస్వామికి ప్రత్యేక పూజలు, బండ్లు, బోనాలు ఊరేగించారు. ఎంపీపీ హరికృష్ణ, పలువురు ప్రజాప్రతినిధులు ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్‌యాదవ్, మాజీ సర్పంచ్ కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

టేక్మాల్(మెదక్): మండలంలోని గొల్లగూడెం గ్రామంలో కొనసాగుతున్న పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠలో భాగంగా మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా గణపతిపూజ, యాగశాలస్తి ఆవాహిత దేవత ప్రాత:కాలపూజ, మూలమంత్ర జపనములు, ఆవాహిత దేవతా సహితా మూలమంత్ర హవనములు మహాస్నపనము, నేత్రోన్మీలనం, గో సందర్శనం, ధాన్యాధివాసములు, జలాధివాసం, రాజోపచారపూజ తదితర పూజలు నిర్వహించారు.

హాల్ టికెట్లకు ఇబ్బంది పడొద్దు

దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు


విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు

చేగుంట(తూప్రాన్): హాల్ టికెట్ల కోసం ఇబ్బంది పడొద్దని, స్వయంగా కళాశాలకు వెళ్లి ప్రిన్సిపాల్‌తో మాట్లాడుతానని విద్యార్థులతో దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు హామీ అన్నారు. ఇబ్రహీంపూర్ గ్రామంలో నెల రోజుల క్రితం ఆటో ప్రమాదంలో గాయపడి కోలుకున్న ఇంటర్ విద్యార్థుల యోగ క్షేమాలను ఎమ్మెల్యే మంగళవారం తెలుసుకున్నారు. గ్రామాన్ని సందర్శించిన సందర్భంగా ఆయన 18 మంది విద్యార్థుల యోగక్షేమాలను స్వయంగా ఇంటింటికి వెళ్లి అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు సమీపిస్తున్నందున బాగా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగభూషణం, బూత్ కమిటీ అధ్యక్షులు స్వామి, కుమ్మరి భూపాల్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు టేక్మాల్‌కు ఎమ్మెల్యే రాక

టేక్మాల్(మెదక్): మండలంలోని చంద్రుతండా పాఠశాలలో విద్యార్థులకు బుధవారం సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ హాజరుకానున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు భక్తుల వీరప్ప మంగళవారం తెలిపారు. అనంతరం హసన్‌మహ్మద్‌పల్లిలో సీసీ రోడ్డు పనుల ప్రారంభం, గొల్లగూడెంలో పోచమ్మ, టేక్మాల్ చౌరస్తాలోని నల్ల పోచమ్మల నూతన దేవాలయాల్లో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామపార్టీ అధ్యక్షులు, నాయకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

రథోత్సవం

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలోని కొప్పోల్ ఉమాసంగమేశ్వర ఉత్సవాలు వైభవంగా ముగిశాయి. సోమవారం రాత్రి ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ఉత్సవ విగ్రహాలను రథంలో ఊరేగించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంతో పాటు ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, పురోహితులు రథోత్సవంలో పాల్గొన్నారు.

మృతుడికి న్యాయం చేయాలి

చిన్నశంకరంపేట(మెదక్): పోలీస్ లాకప్‌డేత్ మృతుడు ఖాదీర్‌ఖాన్‌కు ప్రభుత్వం న్యాయం చేసి, పోలీస్ అధికారులపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని తెలంగాణ అంబేడ్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి సాయిలు డిమాండ్ చేశారు.

కేసీఆర్ పాలనలో గ్రామాల అభివృద్ధి

జెడ్పీ చైర్‌పర్సన్ హేమలత


పనులు ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ హేమలత

మనోహరాబాద్(తూప్రాన్): సీఎం కేసీఆర్ హయాంలో గ్రామాలు అభివృద్ధిలో దూసుకపోతున్నాయని జెడ్పీ చైర్‌పర్సన్ హేమలత అన్నారు. మండలంలోని గౌతోజిగూడెంలో రూ.4 లక్షల నిధులతో నిర్మిస్తున్న మత్తడి నిర్మాణ పనులను ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. గతంలో ఎన్నడూ లేనివిధంగా గ్రామాల్లో అభివృద్ధి కొనసాగుతుందన్నారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పించడానికి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విఠల్‌రెడ్డి, సర్పంచ్‌లు వెంకటేశ్వర్లు, అర్జున్, ఉప సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు రేణుకుమార్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

వైభవంగా శివపార్వతుల కల్యాణం


శివపార్వతుల కల్యాణం చేస్తున్న అర్చకులు

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలోని సోమేశ్వర బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం మధ్యాహ్నం శివపార్వతుల కల్యాణం వైభవంగా జరిగింది. అనంతరం స్థానిక వర్తక సంఘం ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజిరెడ్డి దంపతులు, రాజేశ్వర్ దంపతులు, ఎంపీపీ భాగ్యలక్ష్మి, హవేళిఘనపూర్ ఎంపీపీ నారాయణరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ అంజిరెడ్డి, ఉపసర్పంచ్ జీవన్, మాజీ సర్పంచ్‌లు శ్రీమన్‌రెడ్డి, రామకిష్టయ్య, ఎడ్ల కిష్టయ్య, డీసీఎంఎస్ మాజీ డైరెక్టర్ గోపాల్‌రెడ్డి, రమేష్‌గౌడ్, బాబు తదితరులున్నారు. ఈ సందర్భంగా భక్తులకు వర్తక సంఘం ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.

సంక్షిప్త వార్తలు

◆ **సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత**

పెద్దశంకరంపేట(మెదక్): నారాయణఖేడ్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి మంగళవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను పెద్దశంకరంపేటకు చెందిన పలువురి లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రాములు, చీలాపల్లి సర్పంచ్ ప్రకాష్, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

◆ **నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత**

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని పలు గ్రామాలకు బుధవారం విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ట్రాన్స్ కో ఏఈ దుర్గప్రసాద్ తెలిపారు. గోమారం, సికింద్లాపూర్, శభాష్‌పల్లి, గుండ్లపల్లి, దంతన్‌పల్లి సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని చెప్పారు. సబ్‌స్టేషన్ల మరమ్మతుల్లో భాగంగా విద్యుత్ అంతరాయం ఉంటుందని ప్రజలు గమనించాలని సూచించారు.

మనోహరాబాద్(తూప్రాన్): నేడు మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

◆ **ఉచిత వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి**

మనోహరాబాద్(తూప్రాన్): మండల కేంద్రంలో ఓ ప్రైవేట్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా, ఈ శిబిరాన్ని సర్పంచ్ మహిపాల్‌రెడ్డి ప్రాంభించారు. ఈ సందర్భంగా రోగులను పరీక్షించి, అవసరమున్న వారికి వైద్యులు ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు జావేద్‌పాషా, కృష్ణమూర్తి, నర్సింలు, రూపగౌడ్, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

◆ **జొన్న పంట పరిశీలన**

టేక్మాల్(మెదక్): మండలంలోని కాద్లూర్‌లో పెద్ద శంకరంపేట ఏడీఏ రాంప్రసాద్ జొన్నపంటను మంగళవారం పరిశీలించారు. అనంతరం రైతువేదికలో జొన్నలో సస్యరక్షణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. ఇందులో సర్పంచ్ యాదయ్య, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు యాదయ్య, ఏఈఓ లక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

◆ **ప్రభుత్వ భూమిని కాపాడాలి**

నర్సాపూర్: నర్సాపూర్‌లోని 531 సర్వే నంబర్‌లో ప్రభుత్వ భూమిని ఆక్రమణదారుల నుంచి కాపాడాలని పట్టణానికి చెందిన పండు తదితరులు మండల తహసీల్దార్ ఆంజనేయులుకు ఇచ్చిన వినతి పత్రంలో కోరారు. ప్రభుత్వ భూమిని కాపాడాలని మండల తహసీల్దార్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులకు సైతం వినతిపత్రాలు అందచేశామని వారు వివరించారు.

◆ **ఘనంగా ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవం**

మనోహరబాద్(తూప్రాన్): మండల కేంద్రం మనోహరబాద్‌లోని అవని గార్డెన్‌లోని రేణుక ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు జూపల్లి మల్లారెడ్డి, నర్సింహ, సంతోష్‌కుమార్, నాగరాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

◆ **'హల్దీలోకి కొండపోచమ్మ వాటర్ వదలాలి'**

వెల్దుర్తి(తూప్రాన్): పంటలు ఎండిపోతున్న దృష్ట్యా హల్దీ ప్రాజెక్ట్‌లోకి కొండపోచమ్మ ప్రాజెక్ట్ నుంచి నీరు వదిలేలా చూడాలని మండలంలోని పలు గ్రామాల రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు మెల్లూర్, వెల్దుర్తి గ్రామాలకు చెందిన పలువురు రైతులు, యువకులు ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని తన క్వార్టర్స్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. నీటి విడుదలకు సంబంధించి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని రైతులు తెలిపారు.

◆ **శిక్షణ కేంద్రం తెరువాలి**

నర్సాపూర్: కుట్టు శిక్షణ కేంద్రాన్ని తెరువాలని పట్టణానికి చెందిన మహిళలు కోరుతున్నారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పట్టణంలో కుట్టు శిక్షణ కేంద్రం కొనసాగించారు. కాగా ఇటీవల దాన్ని మూసివేశారు. దీంతో శిక్షణ పొందే అవకాశం పోయిందని పలువురు మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బాలల సంరక్షణ కమిటీ ఏర్పాటు


వెల్దుర్తి(తూప్రాన్): మాట్లాడుతున్న ఎస్‌ఐ ప్రకాశ్‌గౌడ్


శివ్వంపేట(నర్సాపూర్): మాట్లాడుతున్న సూపర్‌వైజర్ సంతోష

వెల్దుర్తి(తూప్రాన్): సమాజంలో బాలల హక్కుల పరిరక్షణ మనందరి బాధ్యత అని ఎంపీపీ స్వరూప, చేగుంట ఎస్‌ఐ ప్రకాశ్‌గౌడ్ అన్నారు. మాసాయిపేట మండల కేంద్రంలో మంగళవారం మండల స్థాయి బాలల సంరక్షణ కమిటీని ఎంపీపీ చైర్మన్‌గా, సీడీపీఓ కన్వీనర్‌గా 13 మంది సభ్యులతో కమిటీ ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రమాదకర పరిస్థితిలో ఉన్న బాలలను రక్షించడానికి ఈ కమిటీ పని చేస్తుందన్నారు. 0 నుంచి 18 ఏళ్ల బాలబాలికల సంరక్షణ కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామన్నారు. బడీడు పిల్లలు బడికి వెళ్లేలా చేయడంతో పాటు గ్రామాల్లో ఎక్కడా బాల కార్మికులు లేకుండా చూడడం, బాల్య వివాహాలను అరికట్టడం, లైగింక వేధింపులు జరగకుండా కాపాడడం కమిటీ ముఖ్యోద్దేశమన్నారు. మండలంలోని అన్ని గ్రామాల కమిటీలను సమన్వయం చేసుకుంటూ వారి హక్కుల పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ తమ వంతుగా కృషి చేయాలన్నారు. ఆపరేషన్ ముస్కాన్, స్మైల్ వంటి కార్యక్రమాలతో చేగుంట మండలంలోని పలు పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులను గుర్తించి, వారికి మెరుగైన విద్యాభ్యాసం అందించడానికి షెల్టర్‌హోంకు తరలించినట్లు ఎస్‌ఐ ప్రకాశ్‌గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మధుసూదన్‌రెడ్డి, ఎంపీటీసీ కృష్ణారెడ్డి, ఎంఈఓ యాదగిరి, ఐసీడీఎస్ సూపర్ వైజర్ సుజాత, జిల్లా బాలల పరిరక్షణ కమిటీ ప్రతినిధి శంకర్‌గౌడ్, యూత్ సభ్యుడు పవన్ తదితరులు పాల్గొన్నారు.

ఏమండల కేంద్రం శివ్వంపేటలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో వీసీపీసీ(విలేజ్ లెవెల్ చైల్డ్ ప్రొటెక్షన్ సెల్, గ్రామ బాలల పరిరక్షణ కమిటీ) ఏర్పాటు చేశారు. సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షతన నూతన కమిటీని నియమించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్ వైజర్ సంతోష మాట్లాడుతూ.. బాలల పరిరక్షణ కోసం ప్రతీ గ్రామంలో వీసీపీసీ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. చైర్మన్‌గా గ్రామ సర్పంచ్, కన్వీనర్లుగా అంగన్‌వాడీ టీచర్‌తో పాటు14 మంది వివిధ వర్గాలకు చెందిన సభ్యులు ఉంటారని చెప్పారు. బాలల హక్కులు కాపాడడంతో పాలు బాల్య వివాహాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత కమిటీపై ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు కృష్ణవాణి, నవీన్ తదితరులు ఉన్నారు.

రామాయంపేటను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలి


సమావేశంలో అఖిలపక్షం ప్రతినిధులు, ముదిరాజ్ సంఘం సభ్యులు

రామాయంపేట(మెదక్): రామాయంపేటను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని మంగళవారం పట్టణంలో ముదిరాజ్ సంఘం సమావేశం ఏర్పాటు చేసి, ఏకగ్రీవ తీర్మానం చేశారు. సమావేశం ప్రారంభానికి ముందే అఖిలపక్షం ప్రతినిధులు సంఘం సభ్యులతో చర్చించారు. ఉద్యమానికి పూర్తిస్థాయిలో మద్దతు పలుకుతామని వారు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అఖిలపక్షం నేతలు, సంఘం పెద్దలు పాల్గొన్నారు.

మన ఊరు- మనబడి పనుల పరిశీలన

కొల్చారం(నర్సాపూర్): మండల వ్యాప్తంగా మన ఊరు – మనబడిలో భాగంగా ఎంపికైన పాఠశాలల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను మంగళవారం ఎంఈఓ నీలకంఠం పరిశీలించారు. చిన్నఘనపూర్, రంగంపేట, ఎనగండ్ల ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. పాఠశాలల్లో చేపడుతున్న విద్యుత్, ఫ్లోరింగ్, కిటికీలు, తాగునీరు మొదలైన పనుల నాణ్యతను పరిశీలించారు. పనులను పూర్తి నాణ్యతతో చేపట్టాలని సిబ్బందికి, గుత్తేదారులను ఆదేశించారు.

కంటి వెలుగు శిబిరం ప్రారంభం

రామాయంపేట(మెదక్): నార్సింగి మండలంలోని జప్తిశివునూర్ గ్రామంలో మంగళవారం కంటివెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ షరీఫ్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ సబిత, జెడ్పీటీసీ కృష్ణారెడ్డి, ఎంఆర్ఓ సత్యనారాయణ ఎంపీపీ ఉపాధ్యక్షురాలు సుజాత, శంఖాపూర్ సర్పంచ్ సుజాత, నర్సంపల్లి సర్పంచ్ భారతి, నార్సింగి ఎంపీటీసీ సత్యనారాయణ, ఉపసర్పంచ్ రేణుక, వార్డు సభ్యులు నహీముద్దీన్, షాకీర్, సతీశ్, జగన్, బాబు, సునిత, సాలమ్మ, కార్యదర్శి రాజు, మండల మైనారిటీ అధ్యక్షుడు రుక్మొద్దీన్, మాజీ సర్పంచ్‌లు రాజమణి, అంజం, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు యాదగిరి, నాయకులు ముస్తాక్, రాజేశ్ పాల్గొన్నారు.

అల్లాదుర్గం(మెదక్): ప్రభుత్వం ప్రతీ ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించి, పేదలకు వెలుగు నింపాలని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని సర్పంచ్ యాటకారి బేతయ్య అన్నారు. మంగళవారం మండలంలోని కాయిదంపల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో డాక్టర్ అశ్విని, క్యాంపు డాక్టర్ మురళి, సిబ్బంది భూమయ్య, రాకేశ్, హసీనా పాల్గొన్నారు.

చిలప్‌చెడ్(నర్సాపూర్): కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ వినోదరెడ్డి, సర్పంచ్ కవిత అన్నారు. మంగళవారం వారు మండలంలోని శీలాంపల్లి గ్రామంలో కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కార్యదర్శి భూమేష్, వైద్యారోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'పవన్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం'


నిరసన ర్యాలీలో కాంగ్రెస్ నాయకులు

మెదక్‌జోన్: వరంగల్‌లో యువజన కాంగ్రెస్ నాయకుడు పవన్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి సురభి ద్వివేది అన్నారు. మంగళవారం దాడిని నిరసిస్తూ మెదక్‌లో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి, నిరసన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శివ రాథోడ్, కై జర్, జిల్లా అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి మెదక్, నర్సాపూర్ అసెంబ్లీ అధ్యక్షులు రమేశ్‌గౌడ్, రియాజ్ అలీ, ప్రేమ్ కుమార్, నాని, మహేశ్, అమిర్, అధిల్ మధుసూదన్‌రెడ్డి, ఉదయ్, అజయ్, సుధాకర్, రాజు, దాస్సింగ్, కృష్ణ, శ్రీనివాస్, ఇతరులు పాల్గొన్నారు.

'పౌష్టికాహారం అందించడం లేదు'


ఆందోళన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని మిర్జాపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు పౌష్టికాహారం సక్రమంగా అందించకుండా సరుకులు పక్కదారి పట్టిస్తున్నారని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం మండలంలోని మిర్జాపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం టీచర్ విధులకు సరిగా హాజరుకావడం లేదన్నారు. మరో వైపు గ్యాస్ సిలిండర్ అయిపోయిందని చెప్పి చిన్నారులకు పౌష్టికాహారం ఇవ్వడంలేదని వాపోయారు. ఈ విషయంపై ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్యామలను ప్రశ్నించగా.. అంగన్‌వాడీ కేంద్రంలో విచారించి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.

ధరణి పేరుతో దోచుకుంటున్నారు

దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు


కౌడిపల్లి(నర్సాపూర్): మాట్లాడుతున్న దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు


నర్సాపూర్‌రూరల్: లింగాపూర్‌లో..

కౌడిపల్లి(నర్సాపూర్): ధరణి పేరుతో బీఆర్ఎస్ నాయకులు భూములను దోచుకుంటున్నారని బీజేపీ దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఆరోపించారు. సోమవారం రాత్రి మండలంలోని తిమ్మాపూర్‌లో ప్రజాగోస బీజేపీ భరోసా కార్నర్ సమావేశానికి రఘునందన్‌రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మండల బీజేపీ అధ్యక్షుడు రాకేష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భూములను దోచుకునేందుకే కేసీఆర్ ప్రభుత్వం ధరణిని తెచ్చారన్నారు. బీఆర్ఎస్ నాయకుల వల్ల అధికారులు బలవుతున్నారని తెలిపారు. ఇప్పటికే వందల ఎకరాలు దోచుకున్నారని, ఎనిమిదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసింది ఏమిలేదన్నారు. సునీతారెడ్డి అభివృద్ధి చేయడంలేదని మదన్‌రెడ్డిని గెలిపిస్తే ఇప్పుడు ఇద్దరు ఒకపార్టీలో చేరి అభివృద్ధిని అటకెక్కిస్తారని చెప్పారు. ఇప్పటికి తిమ్మాపూర్‌కు బీటీరోడ్డు వేయలేదన్నారు. పేదోడి ఇంట్లో ఒక పింఛన్ మాత్రమే ఇస్తామంటున్న నాయకులు సీఎం కేసీఆర్ ఇంట్లో మాత్రం అయిదుగురికి ఉద్యోగాలు ఇచ్చారని ఇదెక్కడి న్యాయమన్నారు. గ్రామాల్లో మద్యం ఏరులై పారుంతుందన్నారు. కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీదర్‌యాదవ్, కౌన్సిలర్‌లు బుచ్చేష్‌యాదవ్, గోడ రాజేందర్, ఎరకల యాదగిరి, రమేశ్‌యాదవ్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కాజీపేట రాజేందర్, నాయకులు శంకర్, రామిరెడ్డి, సుధకార్, అంజాగౌడ్, చెల్ల కుమార్, మహిపాల్‌రెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్‌రూరల్: మండలం లింగాపూర్ గ్రామంలో మంగళవారం ప్రజా గోస బీజేపీ భరోసా శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ ప్రవీణ్ ఆధ్వర్యంలో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగాయపల్లి గోపి, నర్సాపూర్ అసెంబ్లీ బీజేపీ కన్వీనర్ వాల్దాస్ మల్లేశ్‌గౌడ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ కౌన్సిలర్ బాల్‌రెడ్డి, శివ్వంపేట మండల బీజేపీ అధ్యక్షుడు రవిగౌడ్, నర్సాపూర్ పట్టణాధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ మండల ఉపాధ్యక్షుడు రాజు, లింగాపూర్ ఉపసర్పంచ్ లక్ష్మయ్య, వార్డ్ మెంబర్ లక్ష్మీనారాయణ, నర్సాపూర్ మండల కార్యదర్శి నాగేష్, లింగాపూర్ బూత్ అధ్యక్షుడు శ్రీకాంత్, నారాయణపూర్ బూత్ దుర్గ ప్రసాద్, గొల్లపల్లి బూత్ ఆది శ్రీకాంత్, నాయకులు పాల్గొన్నారు.